M. Reg. No. 3152. 24-2-50 శుక్రవారము

జమీన్ రైతు


'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 21	సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు	సంచిక 8

శరత్ చంద్రబోస్ మృతి

కీర్తిశేష సుభాష్ చంద్రబోస్ సోదరుడు, శరత్ చంద్రబోస్ 20 తేది రాత్రి కల్కత్తాలో గుండెతో ఆకస్మాత్తుగా మరణించారు. కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడుగా, ఢిల్లీ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా, కేంద్ర మంత్రిగా శరత్ బోస్ దేశానికి సేవచేశారు. ఛిన్నా భిన్నమైయున్న బెంగాలు శాంతిస్థాపనా ప్రయత్నానికి శరత్ బోస్ మరణం ఎంతో నష్టం చేకూరుస్తుంది. వారి ఆత్మకు భగవంతుడు శాంతి ప్రసాదించుగాక!

నేడో - రేపో విడుదల!



అంజలీదేవి
జి. వరలక్ష్మి
సూర్యప్రభ
శేషమాంబ
బాలసరస్వతి
రాజరత్నం
బేబి నారాయణి

నాగేశ్వరరావు
శివరావు
ప్రభాకర్
గాడేపల్లి
గౌరీపతిశాస్త్రి
కందికొండ
మాస్టర్ కుంద

ఫోటోగ్రఫి: శ్రీధర్.

ఆర్టు: యస్. వి. యస్. రామారావు.

మాటలు—పాటలు: బలిజేపల్లి - గోపాలరాయశర్మ.

For Particulars

PRATHIBHA PRODUCTIONS MADRAS. 4.

మైకాగనుల వేలం

———o———

నెల్లూరు సబార్డినేటు జడ్జికోర్టు
అసలు 41/48

ఆదూరు రామసుబ్బమ్మ వగైరాలు — వాదులు

ఆదూరు సిద్దయ్య వగైరాలు — ప్రతివాదులు

షెడ్యూలు దాఖలా గనులు కోటను తే 5—3—50 దీ. నెల్లూరులో రిసీవరుగారి యింటివద్ద ఉదయం 8 గం. నుండి 11 గం. వరకు సాయంత్రం 2 గం. నుండి 6 గం. వరకు బహిరంగ వేలము వేయబడును.

షరతులు

1. గనులు లీజు కాలము 5 అయిదు సంవత్సరములు.

2. పాటదారుడు ప్రతివారును ముందుగా రిసీవరుగారివద్ద రు 100-0-0 లు ధరావత్తు కట్టి పాటపెట్టవలయును.

3. పాట ఖాయపడిన వెంటనే, పాట మొత్తము ప్రథమ సంవత్సరము మొత్తములో ¼ వంతు కట్టి రసీదు పొందవలయును.

4. మిగత ¾ వంతు మొత్తము 15 రోజులలోగా రిసీవరువద్ద చెల్లించి Lessee ఖర్చుల తోటి రిజిష్టరు గనులు, ముచ్చిలికాలు వ్రాయించుకోవలయును.

5. మిగత నాలుగు సంవత్సరములు, ప్రతి సంవత్సరము ప్రారంభమునకు ఒక నెల ముందు Lessee lessor కు సంవత్సరము లీజు మొత్తము పూర్తిగా చెల్లించి క్రమమైన రసీదు పొంది గనిపనులు జరుపుకోవలయును. అట్లు ఏ సంవత్సరముగాని క్రమముగా చెల్లించని యెడల Lessee కి యేలాటి నోటీసులేకనే Lessor లీజు రద్దు చేయుటకు అధికారము కలిగియుండవలయును.

6. లీజు కాలము అయిదు సంవత్సరములలోగా యెప్పుడైనా సదరు గనులలో Lessee పనిచేయుటకు నష్టము ఏర్పడినయెడల సంవత్సరము ప్రారంభమునకు ఒక నెలముందుగా Lessor కు Lessee నోటీసు యిచ్చి వదులుకొనుటకు అధికారము కల్గియుండవలెను.

7. సదరు గనులలో రాబడు యావత్తు మైకాను మొత్తం ప్రతి నెలలో 1.వ తేది నుండి 5 తేది లోపల రిసీవరువల్లగాని వారివల్ల నియమింపబడు మనుష్యులవల్లగాని, పర్మిటు పొంది సరుకును తీసికొని పోవలసినదేగాని స్వయముగా తీసికొనిపోకూడదు.

8. గనులు అధుస Lessee గనులను మంచిస్థితిలో పెట్టి Lessor స్వాధీనపర్చవలయును.

9. వేలమునకు సంబంధించిన ప్రతి విషయములోను రిసీవరుగారి పర్యవేక్షణాధికారములు వుంచుకోబడినవి.

షెడ్యూలు

నెల్లూరుజిల్లా రాపూరుతాలూకా పోగుపల్లి గ్రామంలో చేరిన వాది ప్రతివాదులకు హక్కులు—

1 మంగమ్మగని ప్లాటు
తూ. బూదరగని ప్లాటు
ద. నాగనం కొండరి
ప. జాబులాపురం కొండరి
ఉ. గాడిగని ప్లాటు సుమారు య 50-0

2 గాడిగని, దుబారాగని ప్లాటు
తూ. కొలింగుంట ప్లాటు
ద. మంగమ్మగని ప్లాటు
ప. జాబులాపురం కొండరి
ఉ. జాబులాపురంపోవు బండ్లదారి సుమారు య 50-0

3 కొలింగుంట ప్లాటు
తూ. వాగుబట్లు
ద. బూదరగని ప్లాటు
ప. గాడిగని, దుబారాగని ప్లాటు
ఉ. జాబులాపురంపోవు బండ్లదారి కొంత వరకు, విశ్వేశ్వర మైకా బి ప్లాటు కొంత వరకు యీ హద్దులలో సుమారు య 50-0

వరా :— 1, 2, 3, ప్లాట్లు రిసీవరుగారి యిష్టానుసారము వేరువేరుగాని, ఒకటిగాగాని వేలం వేయబడును.

4 విశ్వేశ్వర మైకాప్లాటు A
తూ. కోత్రియంవార్ల భూమిలోని విశ్వేశ్వర స్వామి ప్లాటు, పాండురంగ ప్లాటు
ద. విశ్వేశ్వర B ప్లాటు
ప. కోత్రియంవార్ల భూమిలోని [illegible] ప్లాటు
ఉ. పాండురంగ మైకాప్లాటు
ఈ హద్దులలోని సుమారు య 15-0 ట్లు

5 కోటేశ్వర మైకా ప్లాటు
తూ. కొత్తగా కట్టిన గ్రామ చెత్తభూమి
ద. రైతాపురం గ్రామ చెరువుకుపోయే వరవకాల్వప్రక్కన శ్రీరామవిలాస్ కు పోవు బండ్లదారి 10 అడుగుల వెడల్పు
ప. జాబులాపురం పోయే బండ్లబాట కొంతవరకు, శ్రీరామవిలాసు ప్లాటు కొంతవరకు
ఉ. తోట్ల పట్టి ప్లాటుకు యీ ప్లాటుకు మధ్యమార్గం 10 అడుగులు
యీ హద్దులలోని సుమారు య 10-0

6 చంటమాను మైకాప్లాటు
తూ. పాతగ్రామ చెత్తం
ద. వరవకాల్వ
ప. చుక్కగని మైకాప్లాటు
ఉ. వాగుబడిభూమి
ఈ హద్దులలోని సుమారు య 40-0 ట్లు

7 అత్తిమానుగని, పాతరగని ప్లాటు
తూ. నాగనంమంచిప్లాటుకుపోవు దొంక
ద. ఏరు
ప. పరమేశ్వర, చుక్కగని ప్లాటు
ఉ. ప్లాటుదారు కొండరి
ఈ హద్దులలోని సుమారు య 40-0

గూడూరుతాలూకా వెంకటగిరి మజరా రైతాపురం గ్రామములో సిద్ధులకొండ, పాటకట్టలపల్లె అను ప్రదేశంలో:

8 రాచ్చిపులగని
తూ. ఉ. | కొండలేటు మైకాప్లాటు
ద. [illegible]
ప. కోత్రియంవార్లభూమి
యీ హద్దులలో సుమారు య 4-0

కోడూరు వెంకటరమణారెడ్డి
[illegible] — రిసీవరు.
నెల్లూరు.

లోకాభిరామాయణం

— మంచి జగన్నాథం —

X-బాంబు! ఇది హైడ్రోజన్ బాంబు తాత! (అటంబాంబు తాత హైడ్రో.బాంబు అని ఇదివరకే తెలుసుకున్నాం) హైడ్రోజన్ బాంబుతో అభివృద్ధి అనుకోవద్దు. అది తయారు కాగానే X-బాంబు తయారవుతుంది. ఈవిధంగా మానవజాతి ఆత్మవినాశనమును, సర్వనాశనమును కోరుకుంటున్నది. అమెరికా విదేశాంగమంత్రి అచిసన్ అవలంభించే పాలసీ మంచిదికాదు. వెంటనే స్టాలిన్‌తో మాట్లాడుదామనే చర్చిల్ మాట మంచిది—అని టైడింగ్సు అనే ఒక మహాశయుడు వాషింగ్టన్ (అమెరికా)లో ఫిబ్రవరి 16 వ ప్రకటించినాడు. అమెరికా శాసనసభ మిలిటరీ కమిటీకి ఆయన అధ్యక్షుడు.

విజ్ఞాని అభ్యుదయ ఐన్‌స్టీన్ హైడ్రోజన్ బాంబుతయారీ సర్వనాశనకారి అని హెచ్చరిక చేసినవెంటనే, ఒకమూర్ఖుడు ఆవిజ్ఞానిని ఖండిస్తూ ప్రకటించాడు. అమెరికాలో ఐన్‌స్టీన్ వంటివారలకు ఆశ్రయం యిచ్చిందే తప్పన్నాడు. ఆతడు అమెరికన్ కాడుగనక, ఎంత యూదుజాతివాడైనా జర్మన్ యూదీయుడు గనక, అమెరికన్ దేశాభిమానం ఐన్‌స్టీనుకు కలగలేదని ఆమూర్ఖుని ప్రకటన సారాంశం.

ఇంకేముంది వెంటనే టోరీలు (చర్చిల్ పార్టీవారు) తేలుకుంటారు? 1918 ఎన్నికలలో 'జినోవీవ్ ఉత్తరం' సృష్టించి, లేబర్ పార్టీవారు ప్రపంచకమ్యూనిస్టు పార్టీతో లోపాయకారిగా వ్యవహరిస్తున్నారని కథ కల్పించారు. 1931 లో పోస్టాఫీసు సేవింగ్సు సొమ్మంతటిని లేబర్ నిరుద్యోగులకు ఇవ్వబోతారని జనాన్ని బెదరగొట్టినారు. ఆనాటి వ్యాసంగాలవని చర్చిల్ కూడా అన్నాడట. అంటే వినేదెవరు?

లేనిపోని ప్రచారాలు పనికిరావు. అందుకనే చర్చిల్ ఏదో పరిశోధనల విధానపు స్టంట్ కొట్టినాడు. పాపం! కష్టాల్లో లేబర్ పార్టీ చిక్కిపోయింది.

★

రష్యా హైడ్రోజన్ బాంబు తయారీలో తప్పక పెరుగుతుందని సైంటిస్టు బెర్నాల్ ఫిబ్రవరి 16 వ లండన్‌లో ప్రకటించినాడు. గత ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఈయన సోవియట్ రష్యాకువెళ్లి అక్కడి సైంటిఫిక్ కార్యక్రమాలను పరిశీలించివచ్చినాడు. సోవియట్ శాంతి సభలకు మద్దత్తుయిచ్చే బ్రిటిషు సైంటిస్టులలో ఈయన ఒకడుగనక, సోవియట్ విజ్ఞానుల మర్మం కొంత గ్రహించివుండవచ్చును.

అందువల్ల ఈయనమాట లెక్క చేయదగిందే. ఇటీవల ఇండియాలో జరిగిన సైన్సుకాంగ్రెస్ సభకు జోలియో క్యూరీతో పాటుగా ఆయనకూడా వచ్చి వుండెను.

అందితే జుట్టు, లేకుంటే .... చర్చిల్ ధోరణి- రష్యాలో యుద్ధసన్నాహానికే ఎక్కువప్రాముఖ్యం- ఎర్రచైనా-రష్యాల 30 ఏండ్ల ఒడంబడిక ★ ★ ★ ★

కాని టైడింగ్సు ప్రకటనకు ఏమంటాడోకదా? చర్చిల్ ప్రకటనను బహిరంగంగా సమర్థించినవాడు ఇంతవరకు టైడింగ్ ఒకడే. ఇతడు వైరశాలిగా వున్నాడు.

★

చర్చిల్ బ్రిటిష్ ఎన్నికలలో గావించిన 'స్టాలిన్‌తో చర్చలు' ప్రతిపాదన ఒక స్టంట్ అని పలువురి అభిప్రాయం. ఇతడే 1946 లో అమెరికాలో ఫుల్టన్ నగరంలో గావించిన ఉపన్యాసంలో రష్యామీదికి 'కత్తి' దూసెను. అమెరికా వద్ద అటంబాంబు వుండబట్టే లోకం బ్రతికింది అనెను.

అట్టివాడు ఈనాడు 'నేనే మళ్లీ ప్రధానమంత్రినైతే నేరుగా స్టాలిన్‌తో చర్చి మాట్లాడి వస్తా'నంటే, దాని తాత్పర్యం ఏమని? ఇంతవరకు అంతర్జాతీయ వ్యవహారాల పరిష్కారానికి తాను సూచించిన రాజీపంథా నెగ్గలేదనే అభిప్రాయం కాదా? వయసుమళ్లి, ముసలివానికి చాదస్తం బలిసింది. ఎన్నికలలో అటువంటిప్రకటన ఆతడు చేయడం తన పార్టీకిగాని, తను యింతవరకు సహాయంచేసిన దేశం, కేపిటలిస్టు శక్తులకుగాని బలం కలిగించలేదు.

అందితేజుట్టు, లేకుంటే కాళ్లు చర్చిల్ రీతి-అని విందమే జరిగింది.

అమెరికా ప్రెసిడెంట్ ట్రూమన్ చర్చిల్ ప్రతిపాదన విని గాలి పకపకనవ్వి, 'నాకు తెలిసినంత [illegible]' అని విశదంగా వ్యాఖ్యానించాడు. "వాషింగ్టన్ వస్తే స్టాలిన్‌తో మాట్లాడుతాను" అని కూడా అన్నాడు.

ఈవిధంగా కొట్టినకర్ర కొలిగిపోయినది బ్రిటిష్ లేబర్ పార్టీవారికి.

సోవియట్ రష్యాలో రాబోవు మార్చి ఎన్నికలకు తయారుచేసిన ప్రణాళికలో కమ్యూనిస్టు పార్టీ యుద్ధసన్నాహానికే ఎక్కువ ప్రాముఖ్య మిచ్చినది. రష్యా మిలిటరీబలం, దండయాత్ర సంకల్పంగల శక్తులన్నింటికీ దీటుగా వుండే గలదని మాస్కో రేడియోలో ప్రకటించారు.

★

చైనా రష్యా 30 ఏండ్ల ఒడంబడిక చేసుకున్నవి. ఈలోగా వైరుధ్యం రాకుంటే, యీ స్నేహబాంధవ్యాలు 30 ఏండ్లు, అంతకుమించి మరి ఐదేండ్లు ఏర్పడి వుంటవి.

ఇదివరకు ఒక్క సంవత్సరానికిమాత్రమే కొన్ని వ్యాపారవిషయములపై ఒడంబడిక జరిగింది. అది తాత్కాలికం. ఇది శాశ్వతం.

1945 లో చాంగ్-కై-షేక్ ప్రభుత్వంతో సోవియట్ రష్యా చేసుకున్న ఒడంబడిక దీంతో రద్దయినది.

ఈ ఒడంబడికలోని అంశములు: 1. సుమారు 30 కోట్ల అమెరికన్ డాలర్లకు సరిపోవు సొమ్మును రష్యా చైనాకు ఋణంగా యిస్తుంది. దీన్ని వాయిదాల చెల్లించవలెను. 1954 లో దీనికి చైనా చెల్లించడం ఆరంభించవచ్చును.

ఈసొమ్మును చైనా పారిశ్రామికాభివృద్ధికి,

—7 వ పేజీలో

విజయవాడ విశేషాలు

"తూర్పు కృష్ణ కాంగ్రెస్‌లో కలతలు అఖిలభారత కార్యవర్గం తీర్పు — అంకినీడుగారి ప్రయత్నం — కార్యవర్గంలో మోసానికి ప్రయత్నం? ★ ★ ★

రాష్ట్ర కాంగ్రెసు నియమించిన ప్రత్యేకాధికారి ఉత్తర్వులను రద్దుచేస్తూ, మార్చి నాల్గవ తేదీలోగా జిల్లా కాంగ్రెసు కార్యవర్గపు ఎన్నికలు జరపాలని అఖిల భారత కాంగ్రెసు కార్యాలయమునుండి రాష్ట్ర కాంగ్రెసుకు తాకీదువచ్చింది. పోతే, మనం అనుకున్నట్టుగానే జరిగింది - దీనితో తూర్పు కృష్ణాజిల్లా రాజకీయాలలో మరొక నూతనాధ్యాయం ప్రారంభమయింది.

రాష్ట్ర కాంగ్రెసుకు వ్యతిరేకతే పట్టాభి గ్రూపుకు బలమయితే, నూకంటి — అంకినీడు ప్రభృతులంతరూ వారి అనుచరులుగానే పరిగణింపవచ్చు. కాని —

దుగ్గిరాలవారి నాయకత్వాన జిల్లాలో కాంగ్రెసువాదులుగా, నాయకులుగా తయారయిన వీరు గురువుగారికే పంగనామాలు పెట్టారు. అయితే దుగ్గిరాలవారు అసామాన్యులు. ఎవరో అన్నట్టు తాచుపాము కిక్కు ఆయన. తన వ్యక్తిగతమైన శక్తిచేత కానీయండి, రాష్ట్ర కాంగ్రెసులో ఆయన ప్రాబల్యంచేత కానీయండి అంకినీడు, కృష్ణమూర్తిగార్లను పదవులనుండి తప్పించాలనుకున్నాడు; అంతపనిచేసాడు. ఆయనఎత్తులు ఎంత అమోఘమయినవంటే అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళావారికి ఏవిధంగానైనా రాజీనామాలు ఉపసంహరించుకున్నట్టుగా పరిగణించే విశ్వాసరాహిత్య తీర్మానము చర్చించడానికిమాత్రం మోకాలడ్డం పెట్టవల్సినదని ఆదేశించాలనివున్నా, అదిన్ని ముగాచేయలేక పోయాడు. దుగ్గిరాలవారి ప్రాబల్యమంటే అది.

రాగా, పోగా అంకినీడుగారు ఏవిధంగానైనా మార్చి నాలుగున సర్వసభ్య సమావేశం జరగకుండా ప్రయత్నాలు చేస్తున్నారట.

అందుచేత మాకు కొన్ని గ్రాంధ్యాలతప్ప ప్రాతిపదికమయిన ఆజ్ఞలు రాలేదనే నెపంపై జాప్యం చేయాలనుకుంటున్నారట. కాని ఇది పెద్దలలోచనతోనే చెప్పాలి. క్రిందనే, లేదా రాష్ట్ర కాంగ్రెసు తగు చర్య తీసుకోవల్సి వున్నాదు. అది మరచిపోకండి, అంకినీడుగారూ! పోతూ పోతూ రభస ఎందుకులెండి! ఎలాగా దుగ్గిరాలవారి ముఖాన కొట్టిండాపోయారు. కనీసం నూటికి మారుపాళ్లు పట్టాభి ముఖంలోనైనా వుండండి. అంతేగాని, అందరికీ పంగనామాలు పెడతామంటే ఏమిచెబుతామో ఆలోచించండి.

*** *** ***

అయితే పోతూ పోతూ కృష్ణమూర్తి, అంకినీడుగార్లు యింకో పుస్తకం, పలుగురు నాయకులను ప్రవాసిచేసి, పుచ్చారు పాతికవేలరూపాయలవరకు కైంకర్యంచేయాలని ప్రయత్నిస్తున్నారని చాలా వినికిడిగావుంది. నిజమేనా?

సోమవారంజరిగిన తూర్పు కృష్ణాజిల్లా కార్యవర్గ సమావేశంలో అజెండాలోని ఒకటి రెండు విషయాలపై నిర్ణయం అయాక అధ్యక్షులు అంకినీడుగారు ప్రసంగాలుచేస్తుండగా సభ్యులు ఎవరి మట్టుకువారు లేచివెళ్లారట. 15 గురు సభ్యులలో 13 గురు హాజరయిన సమావేశం అది.

అనుమానం పెనుభూతంఅని శ్రీ విశ్వేశ్వరరావుగారికి అంకినీడు మినిట్సుబుక్కులో ఏదోమోసం చేస్తున్నాడని తోచింది. అసలు కలరా, మశూచికం కంటే తీవ్రమయిన అంటుజబ్బు అనుమానం.

తీర్మానానికి మాచేసేటంతకి విజయంగానే కార్యవర్గం చర్చించని, ఆమోదించని తీర్మానంఒకటి అందులో కనబడిందట.

అది గతమాసం రోజులుగా సంఘం జమాఖర్చులు ఆమోదిస్తూ తీర్మానాల తరువాత కొంతస్థలం విడిచి అధ్యక్షులవారు సంతకం చేశారట. ఆఖాళీస్థలంలో యీ జమాఖర్చుల తీర్మానం యిరికించారు.

దుగ్గిరాల ప్రత్యర్థులు యింతమోసం ఏమిటి అనిగద్దిస్తే కొట్టిస్తామన్నారట. తీరావారువెళ్లాక మళ్లీ అట్లానే వుంచారు. మార్చి నాల్గవ కార్యవర్గం ముందు సెనేతామనిమాత్రం చేర్చారట. ఇంకోసారి తప్పిన భర్జనలు జరిగాక, శ్రీ అంకినీడుగారు స్వంతచేత్తో కొట్టివేసి, ప్రాస్తిపంచకం పెట్టారు.

ఈ కృత్రిమపుమార్గాలు, మినిట్సుబుక్కులను దిద్దటం, అంగీకరించని తీర్మానాలను కొంగొత్తగా వ్రాయడం పెండ్లైనవన్నీ యిదివరకు స్థానికసంస్థల కార్యకలాపాలలోనే గాని, కాంగ్రెసు సంస్థల కార్యకలాపాలలో అమలులోకివచ్చాయి. అయితే, తూర్పుకృష్ణాజిల్లా రాష్ట్రరాజకీయాలకు చిరపడిపెట్టడం మామూలట.

ఇంతకూ యీ దొంగతీర్మానాలు ఆ పాతికవేల రూపాయలకోసమట పాపం! కష్టపడి తయారుచేసిన జమాఖర్చులు, వోదర్లపీడయినట్లు? గాంధీలుప్రపంచలేద సేవా! —'లోహిత'

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో

అసలు నెం. 216 of 1949.

పెండేల సుబ్బరాయుడు కొప్పరౌట్టిపల్లి, కంభం తాలూకా. ... ... —వాది.

(2) సుంకిరెడ్డి పెద్దరంగయ్య- అంబవరం మజరా జింగల్ రెడ్డిపల్లె ... —ప్రతివాది.

యీ నంబరులో 2 ప్రతివాది తండ్రి పెద్దరంగయ్య తే 27—5—30 దిన వాదిపేర వ్రాయించి యిచ్చిన ఆయన దస్తావేజును బట్టి దావా చేయగా 2 ప్రతివాదికి సమ్మను వివిధ్యం తే 9—3—50 ది వాయిదా నియమించియున్నారు. ఆరోజు పగలు 11 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు చెప్పుకోవని యెడల ఏకపక్షముగా తీర్మానించడం అవునని తెల్పుకోనైనది. —పోలవల్లి విశ్వనాథరావు, వాది వకీలు.

In the Court of the District Munsif ANANTHAPUR

O. S. 171 of 46. - E. P. 1 of 50.

The Ananthapur Sri Sathyna-rayana Nidhi Ltd., by its President. —Plff. D. H.

I. Ramachandriah & others —Debt J. D. S.

To. J. Ramiah S/o Jogidheni kodanda Ramiah, Ananthapur.

పై దావాలో డిక్రీహోల్డరు - వాది. దావా ఆసుకపు ఇండ్లరొక్కు- విక్రయముపరుగామ మనవి చేసుకొన్నందున, సదరు విక్రయప్రకటన షరత్తులను నిర్ణయించుటకు తే 11-3-50 ది నిర్ణయించబడినదని ఇందువలన నీకు తెలుపడమైనది.

టి. యల్. రాజగోపాలరావు, వాదివకీలు.



ooo హైదరాబాద్ వృత్తాంతం ooo

హైదరాబాద్‌లో కాశ్మీర్ సింహం
స్టేట్ కాంగ్రెస్‌నుండి రాజీనామాలు
ఆంధ్రరాష్ట్రం చింత ఎవ్వరికీలేదు!

కాశ్మీర్ సింహం గావించిన ఘర్షణలతో రెండు మూడు రోజులు హైదరాబాద్‌లో చిక్కులు పరిణామించినవి. చివరికి కలిసిన మేరకు షేక్ అబ్దుల్లా పరిసంగంలోని విషయం ఏదో ఒకటి వర్చువ వచ్చేది.

షేక్ అబ్దుల్లా చెప్పిన విషయాలన్నింటిలోకి ముఖ్యమైనది ఒకటి. కాశ్మీర్‌లో రేకాన్ని రక్షించే దిక్కు—లేవ్రదు అబ్దుల్లా వడీవ లా ఏ ము ఏంస్థ వలంటీను పదివేలమంది "ఆత్మకవచం" వేసి బాధ్యత ను స్వీకరించినారు. రేకాన్ని రక్షించుకొని, అబ్దుల్లా బృందం రేకాన్ని పాలిస్తున్నది.

"మీలోమీకు సిలికలు ఏర్పడినని గనక, ఇండియా గవర్న్‌మెంట్‌వారు నేరుగా పాలించడమే బాగావుంది" అని స్టేట్ కాంగ్రెసు వారిని అబ్దుల్లా భాయా పట్టికగా నిందించడం చాల మందికి బాగనిపించలేదు.

ఇండియా గవర్న్‌మెంట్‌వారి హైదరాబాద్ పాలసీ సమర్థన తెను కెందుకు?

నిశేమం నోటీసు లేకుండా వచ్చినందువల్ల అబ్దుల్లా స్వాగతం కొరవడింది.

1910 లో ఒక పర్యాయం అయన హైదరాబాద్ వచ్చి వుండెనట. అప్పుడు పబ్లిక్ మీటింగు పెట్టనియ్యలేదు. కొందరు మంత్రులు ప్రయివేట్‌గా అయన్ను కలుసుకొన్నారు.

♣

స్టేట్ కాంగ్రెసులోనుంచి కథానాయకులిద్దరు తొలగిపోయినారు. మనుపు బూర్జులవారికీ, స్వాములవారికీ వచ్చినటలడంలో పీటిద్దరుస్వామీజీ పక్షాన ప్రముఖపాత్ర వహించినారు. వీరిసలహా సంప్రతింపులతో స్వామీజీ పనిచేస్తున్నడనే కారణంచేతనే సర్దార్ పటేల్ స్వామీజీపట్ల విముఖము, బూర్జులవారికి సుముఖుడు అయినాడని అంటారు.

వీరిద్దరికీ, 'కమ్యూనిస్టులలో లేక 'మార్క్సిస్టులలో' అనిపేరుపెట్టినారు - గిట్టనివారు. బూర్జులపక్షం బాగా బాహాటంగా ఈవిషయం ప్రచారం చేసింది.

ఐతే నిజమేమిటి అంటారా? కాశ్మీర్‌లోని షేక్ అబ్దుల్లా జాతీయసంస్థవారె. హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ దేశంలోని కాంగ్రెసుకు భిన్నమైన వుంటుందనీ, వామపక్షధోరణిలో దానినికడిపించి కొన్ని పొందవచ్చునని ఆంచి వీరిద్దరూ - గోవింద దాస్ ప్రభృతి, సైకంపాయత్ - స్టేట్ కాంగ్రెసులో వుండిపని వారి అనుయాయుల అభిప్రాయం.

అట్టిపని జరిగే అవసరం ఈమధ్యాత్రం ఇకలేకు అనక కాంగ్రెసు వారువచ్చి పెట్టిచారని కూడా అనుయాయులు వాదిస్తున్నారు.

రాజీనామా ఇయ్యగానే, ఇద్దరు తమతను చుల పథనునిలిచి, దేశంలోని రాజకీయ పరిణామములు, ముఖ్యంగా వామపక్షముల చరిత్రకు సింహావలోకనం చేసి, తమకు ఏపక్షం ఇష్టమో నిర్ణయించుకోవచ్చని చెప్పవారట. స్వయంగా నాకండులోకి పోతానో తెలియదు.

కార్మిక కార్మిక పక్షం (లేబర్ పార్టీ, కామగార్ పార్టీ), కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీ-మూడు పరాకవాదాలలో, మధ్యేమార్గంలో ప్రయాణం వున్నవి. రాష్ట్రము స్వయం సేవక సంఘంతోకే మాత్రం పీకెవరూ పోయి

విశాలాంధ్ర రాజకీయాలు ★★★

ధాన్యం శిస్తు పేరుతో గ్రామాలదోపిడి
తిరుపతిలో తాతాచారిగారి తందనాలు
ముమ్మిడివరంలో ప్రజల ముమ్మరం

ధాన్యం శిస్తు పేరుతో
ఆరువందల గ్రామాల దోపిడీ

"దోపిడీ" అంటే ఎవరికైనా కోపంరావచ్చు. ఇలాగే అనుకొంటూ జమీందారీల్లోను మాన్యాలల్లోను మొదటినుంచీ దోపిడి జరుగుతూ వచ్చాయికాని యిప్పటికీ పడేబాధలు సరికొత్తవై పోతున్నాయి.

నాటిరైతు నేడు రైతువారీ ప్రాంతాల్లో ఎకరాకు పదిహేను రూపాయలు శిస్తు కడుతుంటే ఎస్టేటు భూముల్లోనేకే ఇనాము గ్రామాల్లో జమీందారీ ప్రాంతాల్లో ధాన్యంరూపంలో ఎకరాకు వంద రూపాయలదాకా శిస్తు కట్టించు కుంటున్నారు. కట్టకుంటే తగిన సాధనాలున్నాయి గదా! ఉపయోగించడానికి సిద్ధంగా సిబ్బంది వుండనేవున్నది. చిత్తూరుజిల్లాలోని తిరుత్తని, పుత్తూరు, కాళహస్తి తాలూకాల్లో ఈ బాధలు వర్ణనాతీతమౌతున్నాయి. దిక్కు మొక్కు లేని యీ పరిస్థితుల్లో రైతులు తమ సంఘాలద్వారా స్వయంగానూ ప్రభుత్వానికి తంతులు, విన్నపాలు పంపుతుంటే అన్నీ చెత్తబుట్టలో వేసిపెట్టినట్టు కనబడుతున్న దిగానీ తగినచర్య ఏమీలేదు.

ఈ క్షేత్రం విశాఖ జిల్లాలో కూడా ప్రబలంగావుంది. తదితర జిల్లాల విషయం సరేసరి. అసలు విప్లవంలో సర్వేలు పూర్తి చేశాక ఈ విధానాన్ని మార్చవలయునంటే యింతకాలం కష్టం, మోసం, యింకో కాలముండదని చెప్పడంలో అతిశయోక్తి లేదుగదా! భయపడవలసిన అవసరమూ లేదు.

* * * * * *

శాసనసభ్య మంత్రుల పర్యటనా ఫలితం?

ఈ మధ్య చిత్తూరుజిల్లా నంతా మంత్రులు కలయతిరిగారు. అక్కడక్కడా రైతులు తమ కష్టసుఖాలు చెప్పుకొన్నట్టు కూడా తెలిసింది. అందుకు ఫలితం కనబడలేదు. ఎప్పుడో నీరభోగ వసంతరాయలనాటిరీతిగా యుగధర్మం మారినపుడు ఈవిధానం మారుతుందంటూ కాలం గడపడం అన్యాయం. ప్రభుత్వం వెంటనే ఈ ధాన్యం శిస్తుల విధానాన్ని ఈ జమీందారుల దోపిడిని అరికట్టేలా రైతులు ప్రతిఘటించడం అవసరం.

జమీన్లను ప్రభుత్వం స్వాధీనము చేసుకొనడానికి పక్కాప్లాను సిద్ధమైతే పర్యవేక్షించడానికి కల్పించేవారి శిస్తువిధానం మారడానికి సహాయంగా కావడానికి యిది సాధ్యమయ్యే ప్రభుత్వంకాదు. ప్రజాప్రభుత్వం, రిపబ్లిక్ ప్రభుత్వం కదుచు కర్తవ్యం గ్రహించవలసి వుంటుంది. ఇది ఆలోచించవలసిన విషయం.

* * * * * *

తిరుపతిలో తాతాచారిగారి తందనాలు

తిరుపతి క్షేత్రంలో ఇనాందారులు కొడవ ఈ నాటిదికాదు. వెంకటేశ్వరుడు వచ్చేనాటి ఇనాందారీని భూలోకపు రైతులు యిక్కడుండే రైతుల్ని పీడిస్తుంటారు. ఎలాగో కొనసాగించిన ధర్మాన్ని నిర్వర్తించే కొంటు ఇనాండారీ ఆఫీసర్ రైతులకు అన్యాయం చేయడం జరిగింది. అంతే యిక నేమి దిక్కురైతు కూలీ ప్రజల ప్రతినిధి శ్రీ తాతాచారిగారు (యం. యల్. ఏ.) ఈ ఆఫీసర్ జిల్లాకలెక్టరు కాంగ్రెస్ అధ్యక్షునితో చేరి ఇనాందారులకు ఘోరమైన అన్యాయం చేశారంటూ పెటిషను పెట్టి రెంట్ రడక్షన్ కట్కూడదు తీర్మానంతో ఉండడం మొదలు పట్టణ శిస్తు హెచ్చించడానికి మూలపురుషుడయ్యాడు.

అంతేగాదు ముందెప్పుడులేని రైతులకు సాయముగా వున్నారని మునసబుగారిమీద పిటిషన్లు పెట్టించి రైతులకు అన్యాయంచేయించాడట.

తిరువన్న యం. యల్. ఏ. గిరిని ఈవిధముగా రైతులను తరతరాలనుండి కొంచుకుంటున్న ఇనాందారుల్ని పుష్కరయోగ్యంగా దోపిడిచేయించు తున్నారు. ఇలాంటి అన్యాయాలను జరుగుతున్న వీరి వెన్ను కాళహస్తి తాలూకాలో ఘోరణాలు ప్రమాదమంటూ హెచ్చరికను శాసనసభలో నేనే అధికారంతో ప్రకటించుకున్నాడు.

ఇక్కడే తిరుపతిలో రైతులను దోపిడీచేసేవారికి మద్దతిస్తూ, అక్కడే నాటి యం. యల్. ఏలు తదితరులు తన ప్రజాసేవను కొనియాడాలని ప్రకటించినట్లైతే లోకసంస్మృతుంటా! ఎంతుకీ పటువాటు కాలాడ? ఎన్నాళ్లీ అంతర్నాటకాలు?

నేను ప్రజల ప్రతినిధినిగాను ఇనాందారుల ప్రతినిధిని కాగా ప్రకటించుకుంటే బాగుండేదిగదా!

* * * * * *

ముమ్మిడివరంలో ప్రజల ముమ్మరం

విదారు బత్తుల మంది బాలయోగి దర్శనార్థం వచ్చారు. సమాధిలో నుండి 16 తారీఖున ఉదయం, రాత్రి కూడా అందరికీ కనబడ్డారు. అసలు పుట్టింది మాలపల్లెలో, పారిజన కుటుంబం నుండే. తిండి తీర్థం లేక స్నానం లేక మలమూత్ర విసర్జన లేక యోగాభ్యాసములో వున్నమాట నిజం. పరబ్రహ్మంగారు పుట్టాడని, సాయిబాబా అవతరించాడని, శ్రీకృష్ణుడు ఉదయించాడని, నారదుడు జన్మించాడని ఎన్నో కథలల్లికారు. మానవ ప్రయత్నాన్ని నమ్మరు. మానవ శక్తిని నమ్మరు. ఇక్కడికే చూరుకుంటే పయమనిపించు కోవచ్చు. కులాలకతీతమైన మాలవాడు మహాయోగా అంటూ ఆ వ్యక్తి పారిరంభించారు. యింకో ప్రచారం. అతనే ఆతడు ముందు జన్మలో అపలు బాహ్మణుడంటూ...

బాలయోగి పట్ల మ కృతిమకు ధర్మమమంటూ ఈ ప్రచారాలకు కలికాల కర్మం అనుకోడం మంచిది. —సత్యసాచి.

పిన్సిపల్ స్మాల్‌కాజు కోర్టులో
S. C. S. No. 644 of 49.

చిన్న కేశవయ్య శెట్టి —వాది.
అనుమారెడ్డి వెంకటరాఘవరెడ్డి —ప్రతివాది.

వాదికి ప్రతివాదివల్ల రావలసిన 1358 ఫసలీ రావలసిన మక్తా వగైరా లు తాలూకు రు 310-0-0 లు రాబట్టు కొనుటకు దావా చేసియున్నారు. ప్రతివాది హాజరగుటకుగాను తే 14-3-50 దీ వాయిదా వేయబడి యున్నది గాన ప్రతివాది అక్కేపణలున్నయెడల నాయిదా రోజు వుదయం 10 గంటలకు కోర్టుకు హాజరయి తెలుపుకొనవలసినది. లేని యెడల ప్రతివాది ఏకపక్షమును తీర్మానించబడునని తెలుపడమయినది. —కె. కోదండ రామయ్య, వాది ఆడ్వకేటు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో
O. S. No. 329 of 49

పయ్యాడు శీలారునివగైరాలు —వాదు.
పయ్యాడు హాసనుసాహేబువగైరా —ప్రతివాదులు.

అప్పులు వసూలుసాహెబు
షేకు దావీదీబి (పురక్) నూరుంబీబి

యీ నెంబర్లు వాద్లు మీదవగైరాలపైన దాఖలు చేసిన దావానోటీసునిమిత్తం 6-3-1950 తేదీకి వాయిదా వేసియున్నారు. మీకుగల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. సి. పురుషోత్తమరావు, వాదులప్లీడరు.

మోటారుకారు విక్రయం

1933 మోడల్ వాక్సాల్ (Vauxhall Saloon) కొత్తగా ఓవర్ హాలింగ్ చేసి ఫస్టు క్లాసుగా, సీట్లు, టాప్, డోర్సు కొత్తగా అమర్చబడినవి. వలయువారు తనిఖీకుగాని ధర ఏర్పాటుకు— క్రిందిఅడ్రసు యందువిచారించి తెలిసికొనవచ్చును.

—కె. పాండురంగం,
310. దండువారిపేట, నెల్లూరు.

మైకా ప్లాట్లు కవులుకు

★

— 1-వ ప్రదేశం —

తుమ్మలతలపూరు బాలునాయుడుగారికి ప్రక్కన సర్వే నె. 608/11 యు 6-15 ట్లు ప్రదేశాన్ని మైకా ప్లాట్లక్రింద కవులుకు యివ్వబడును.

— 2-వ ప్రదేశం —

సైదాపురంవద్ద పై మైను — పల్లిమిట్ట గనులకు మధ్యన పెంటకలపూండ్ల
సర్వే నె 570/2 యు 6-14 ట్లున్ను,
సర్వే నె 589 యు 4-55 ట్లున్ను,
సర్వే నె 71 యు 2-40 ట్లున్ను,
సర్వే నె 558 యు 30-7½ ట్లున్ను.
యీ భూములనుగూడ మైకా ప్లాట్లక్రింద కవులుకుయివ్వబడును.

గూడూరులో
ఇండ్లస్థలం అమ్మకమునకు

★

గూడూరులో రైలుకు పడమరప్రక్క నరసింగరావుపేటలో వెళ్లేదారి దగ్గర రామిరెడ్డిగారి యింటి ప్రక్కన నాతాలూకు సుమారు 350 అంకణముల ఇండ్ల నివేశస్థలము విక్రయించబడును.

వివరములకు:- కొల్లి కామాక్షమ్మ,
పత్తేఖాన్‌పేట - నెల్లూరు.

మంచి ఇండ్లనివేశ స్థళములు
అమ్మకానికి సిద్ధంగావున్నవి

నెల్లూరులో శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం తాలూకు నివేశములు సదరుదేవాలయం ట్రస్టీలవల్ల శ్రీఅత్తివరపు వెంకటరామరెడ్డి, బెజవాడ సుబ్బారెడ్డి, శెట్టు తలుపూరు వెంకట సుబ్బయ్య శెట్టిగార్లకు విక్రయంవల్ల లభ్యపడి, కొండముడి శేషగిరిరావు తాలూకు భూమిన్ని పైవార్కి విక్రయంవల్ల లభ్యపడి, దర్మిలా అత్తివరపు వెంకటరామరెడ్డి, శెట్టు తలుపూరు వెంకటసుబ్బయ్యశెట్టి వగైరాలు విభాగములుచేసుకొని, తూర్పుతట్టు అత్తివరపు వెంకటరామరెడ్డి + బెజవాడ సుబ్బారెడ్డి గార్లకున్ను, పడమరతట్టు శెట్టు తలుపూరు వెంకటసుబ్బయ్యశెట్టివగైరాలకున్ను రాబడినది.

పైవార్లకు హక్కు ఆనుభవంగల రైలుకట్టకు తూర్పుగాయున్న, సర్వేపల్లి కాల్వకు పడమటకు మధ్యయుండు నివేశస్థలములు విక్రయమునకు సిద్ధముగాయున్నవి.

Lay Out వేసి, గవర్నమెంటువారివల్ల అప్రూవుకాబడి, అన్నివసతులు కలిగి టవున్‌కున్ను, స్టోన్‌హౌస్‌పేటకున్ను సమీపములోయున్నవి.

సదరు స్థలములను కొనదలచినవారు ప్లాట్ల డిటైల్సు వగైరా యీ క్రిందివారివల్ల తెలుసుకోవచ్చును.

అత్తివరపు వెంకటరామరెడ్డి
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు.

నేషనల్‌లాడ్జి - నెల్లూరు.

నెల్లూరులోనేగాదు ఆంధ్రదేశమందంతటా
పేరు బడసినది

★

భోజనము
ఫలహారము
కాఫీ

యీమూటికి మా ప్రత్యేకతే వేరు

—పి. వి. రమణారెడ్డి – ప్రొప్రయిటరు.

విమర్శలు-విశేషాలు

తమిళుల వైఖరి

కొంగలెంకలేసినవాళ్ళే యితరులు దొంగలని అంటుంటారు, వాలానివారు దొంగలని, ఆపలు దొంగలంటున్నాడట. అట్లావుంది నేడు తమిళ నాయకుల వైఖరి. లేకపోతే మొన్న మద్రాసులో జరిగిన రాష్ట్రీయ మహాసభలో, సభాధ్యక్షులుంచుకొని, చెరి ప్రసంగ్యాపకుడిపరకు ఆంధ్ర దేశ మాటలు పలికించదేమా?

జె. వి. పి. రిపోర్టును ఆమోదించి, ఆంధ్రులు తిరిగా మద్రాసుపై హక్కును కోరుతున్నారట. ఈ ప్రసన్ననకు ఆంధ్ర కాంగ్రెస్ వాదులపై అఖిల భారత కాంగ్రెస్ సంఘం చర్యదేసుకోవాలట!

దీనితర్వాతనే మరొక తీర్మానం, చిత్తూరుజిల్లా లోని తమిళప్రాంతాలను తమిళ నాడులో చేర్చమని

ఇవి రెండు ఎంత అసంబద్ధంగా వున్నవో ఆలోచించండి.

జె. వి. పి. రిపోర్టులో భాగస్వామైన పట్టాభి సీతారామయ్య, మద్రాసుపై ఆంధ్రులు హక్కు వదులుకొమ్మంటె, మద్రాసు తమిళ రాష్ట్రంలో చేరుతుందనిగాదు, అని నిర్ధారించిన విమ్మటనే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం జె. వి. పి. రిపోర్టు ఆమోదించింది. మద్రాసును సమష్టినగరం చెయ్యమన్నారు. మద్రాసు తమిళులదనిగాని, దానిపై ఆంధ్రుల హక్కులు పోయేనదనిగాని జె. వి. పి. రిపోర్టుగాని, అఖిలభారత కాంగ్రెస్ సంఘంగాని, ఇండియా ప్రభుత్వంగాని చెప్పలేదు. మద్రాసుపై తమిళులకెంత హక్కుందో, ఆంధ్రులకు అంత హక్కున్నదనేది ఎవ్వరూ త్రోసివెయ్యలేరు. మద్రాసు విషయంలో కొన్ని నిబంధనలు, సాధకబాధకాలు చెప్పకొనుటకు తమిళులకెంత హక్కుందో, ఆంధ్రులకంత హక్కుంది. అందువల్లనే నిర్ధిష్టసంఘంలోగూడా మద్రాసు విషయంలో, పరిహారం నిర్ణయించేట్లుయితే, భవనాలు, యితర ఆస్తులను, ప్రస్తుతపు మార్కెట్ రేటుప్రకారం వెలకట్టి, ఆంధ్రులకు న్యాయంగా రావలసిన మొత్తం పంచమన్నాము. ఇది తప్పని కేంద్రనాయకులు ఆక్షేపించలేదే! ఎవ్వరైనా యీ పద్ధతి ఆక్షేపణీయమైందని అనగలరేమో అడగండి. ఇపాతే క్రొత్తగా రాజధాని ఏర్పరచుకొన్నంతవరకు మద్రాసులోనే ఆంధ్రప్రభుత్వ ముండుటకు అవకాశమివ్వమన్నాము. ఇదేకిమిటో లకు తప్పగాతోస్తే, ఆంధ్రులతోపాటు తమిళులుగూడా మద్రాసు వదలిపెట్టాలని పట్టుబట్టివుండాల్సిందిగదా! అలాటి అన్యాయపు, సంకుచితపు కోర్కెకు ఆంధ్రులెప్పుడందునే ఏమో తమిళులు యిలా దబాయించ పూనుకొంటున్నారు.

అలాటిదేది లేకపోయినా, అఖిల భారత కాంగ్రెస్ సంఘము ఆమోదించిన జె. వి. పి. రిపోర్టు ఉల్లంఘించినవారిని ఆంధ్రనాయకులు క్రమశిక్షణగా వదుస్తున్నారంటున్నారు, అట్లయితే, చిత్తూరుజిల్లా పూర్తిగా ఆంధ్రరాష్ట్రంలో చేరాలని జె. వి. పి. రిపోర్టు చెప్పున్నదే, దానికే కాంగ్రెస్ ఆమోదించిందే, దానికి వ్యతిరేకంగా కొంతభాగం తమిళరాష్ట్రంలో చేర్చాలంటున్న తమిళ కాంగ్రెస్ నాయకులపై క్రమశిక్షణచర్య జరుపవద్దా?

ఆ అధ్యక్షుడు ఆంధ్రుల పట్ల మరొక పుదా[illegible] మాపించాడు. ఇదివరలో మద్రాసు ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి రోడిపెడుతుండినా[illegible] కొంచెబడేదు. ఇక దాని ఆదాయానికి మించి [illegible] పైసాగూడా ఖర్చుపెట్టుటకు ఒప్పుకోరట. [illegible] ఎంత చిచిత్రంగా వుందో చూడండి! ఏ విధముగా జైనా ఆంధ్రరాష్ట్రానికి ఏమి మేలు చేయ[illegible] వారిచతున్నారు. ఎల్సి సీటీ ప్రాజెక్టులు,

ఓడరేవులు, కాలేజీలు, హైస్కూ, పరిశ్రమలు అన్నీ బ్రిటిష ప్రభుత్వంగాని, మద్రాసు ప్రభుత్వంగాని తమిళనాడులోనే ఎక్కువగా, మందుపెట్టింది. ఇవిగాక మరెన్నో విధాలుగా తమిళనాడు అభివృద్ధిచెందింది. వాటి ఫలితంగా పరిశ్రమలు అభివృద్ధియై తమిళరాష్ట్రం ఈనాడు మంచి లాభాన్ని పొందుతున్నది. వాటి మూలంగా ఆదాయం ఎక్కువైంది. కాని ఆంధ్రరాష్ట్రానికలాటి దేదీరాలేదు. దాని మూలంగా ఆంధ్రరాష్ట్ర ఆదాయం అంతగా అభివృద్ధి కాలేదు. పరిశ్రమలు లేవు. ప్రాజెక్టులు లేవు. అన్ని విధాల వెనుకబడినందున ఆదాయమూ పరిమితమైంది. అందువల్ల, న్యాయంగా విచారిస్తే, సమష్టి డబ్బుతో అభివృద్ధి పరచుకొన్న వాటన్నిటిపై ఆంధ్రరాష్ట్రానికి పరిహారం కట్టివ్వవద్దా. రాష్ట్ర ఆదాయమని కనుగుణంగా, సమష్టి రాబడిలోనుండి, ఆంధ్రరాష్ట్రంలో అలాటి గొప్పగొప్ప ప్రాజెక్టులపై ఖర్చుపెట్టవద్దా? ఇవన్నీ అడుగకుండా మిన్నకుంటే ఆంధ్రులు మంచివారు, లేకపోతే చెడ్డవారూనా!

ఇలాటి వాగ్వివాదాలు, పరస్పర నిందారోపణలవల్ల పరస్పరాభ్యుదయమేమీ లేదు సరికదా ఉన్న సంగతులన్నీ అగ్రనాయకులకు నివేదించుకొన్నాము. వారి నిర్ణయానికి వేచివుండి కట్టుబడడం ఉత్తమంగా వుంటుంది. దీనిని తమిళ నాయకులు గమనించడ మవసరమని మా అభిప్రాయం.

విశాలాంధ్ర మహాసభ

వరంగల్లులో జరిగిన విశాలాంధ్ర మహాసభ రెండు విధాలుగా అవసరము, సమర్థనీయము అవుతుంది. ఒకటి ఆంధ్రరాష్ట్రం ఎట్లా ఏర్పడ్డ బోయింది. కాబట్టి యీ లోపుగా తక్కిన ఆంధ్రభూభాగాలు, ముఖ్యంగా హైదరాబాదులోని తెలుగుజిల్లాలనుగూడా చేర్చి ఒకేసారి విశాలాంధ్రను స్థాపించడం బాగుంటుంది. రెండవది. తెలంగాణాలో ఆంధ్రరాష్ట్రం రావాలనిగాని, దానిలో తాము చేరాలనిగాని, కుతూహలంగాని వుత్సాహంగాని ఏమిలేదని మా హైదరాబాద్ విశాల సంపాదర్లు తెలియజేశారు. ఈ దృష్టితోగూడా అప్పట సభ ఏర్పాటుచేసి, వారిలో యీ ఆశయాన్ని ప్రచారంచేయడం అవసరంగా వుండినది.

అయితే ఒక్కటి: ఏవిషయంలోగాని ఆంధ్ర నాయకులందరు ఏకమాటమీద పోవడం యిప్పటివరకు జరగడంలేదు. ఈ ఒక్క విషయంలో

— కొరకు 9 వ పేజీలో.

శాస్త్రాది వెంకయ్యగారి అధ్యక్షతన వయోజన విద్యావారము జరిగినది. గ్రామకరణముగారు, హెడ్మాష్టరు వై. అదెయ్యగారు, ఫిర్కా సప్లయి ఆఫీసరుగారు ప్రసంగించిరి. మద్రాసు సెంట్రల్ కమిటీకి రు 25 విరాళమిచ్చిరి.

● రాప్పూరు:- ఫిబ్రవరి 8 వ తేదీనాడు తిరుకిలుదారు, ఉపాధ్యాయులు వయోజన విద్యా ప్రారంభోత్సవమును జరిపిరి. శ్రీ కొలపూరు పంటి వప్పనాయుడుగారు వయోజనవిద్యా ప్రభోధక సామగ్రి ప్రదర్శనశాలను ఆవిష్కరించిరి.

● పాలమ్ర్రు:- వయోజన విద్యా వారము బహుదక్కగా, టి. ఆర్. మూర్తిగారి సహాయములో జరిపిరి. నాటకములు, బుర్ర కథలు, పాటలు, మాజిక్ లతో కార్యక్రమము జరిగినది.

● వాకాడు: గ్రామంలో మశూచికము ఎక్కువగానున్నది. జనవరినుండి యింతవరకు 120 మంది చనిపోయిరి. వాక్సినేషన్ చేసినవారు కూడా యిందుమూలకముగా బాధపడుచున్నారు. ఆరోగ్యశాఖవారు, పంచాయితీబోర్డువారు శ్రద్ధవహించవలసినదిగా కోరుచున్నాము.

—కొండుకూరి శ్రీనివాసాచార్యులు.

● ఇనకదాముర్ల (ఉదయగిరితా):- 3 వ తేదీ నుండి 7 తేదీవరకు వయోజన విద్యా వారము అన్నలూరు వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన జరిగినది. ఏ. వి. నరసింహం ప్రద్పస్తు ఉపన్యసించిరి.

● అల్లూరు:- ఈనెల 3 వ తేదీన యం. వి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన వయోజన విద్యా ప్రచార ప్రారంభోత్సవము జరిగినది. యం. నరసింహాచారి, శ్రీ మారంరెడ్డి రామిరెడ్డిగారు, అశోక వర్ధన్ గారు, శ్రీ బండా కనకలింగేశ్వరరావుగారు యింకను చాలామంది ప్రసంగించిరి. పుదేపు గుంట హరిజనవాడలో విద్యార్థుల అవసరములకు మారంరెడ్డి రామిరెడ్డిగారు రు 50 లు విరాళమిచ్చిరి.

పల్లెటూళ్లు

తిరుత్తని తిరుపతిగ్నా వల

జమీన్దారి రద్దుచట్టం ప్యాసైనా, ఇంకా అక్రమంగా అమల్లోవున్నా తిరుపతి దేవస్థానం, పల్లిపట్టు, చెట్టివాడు ఎస్టేట్లలో రైతు, ధాన్యం శిస్తు గ్రామాల రైతులస్థితి మహాదారుణంగా పరిణమిస్తూ, ఎకరానికి 80 రూ. శిస్తు చెల్లింపవలసిన వ్యవహారబాధలకు గురికాపోతున్నారు. ఎన్ని రాయబారాలుపాగినా మద్రాసు ప్రభుత్వం పుదాసీనత చూపుతుండడంలోని అంతరార్థం తెలిసిన పెద్దలు చెపుతారా?

* * *

తిరుపతిదేవస్థానం ఎస్టేటులో ప్రస్తుతాన్ని కిరాసిడారంటూ పెరుపొందిన తిరుత్తని తాసిల్దారు శ్రీ సుబ్బరాయశర్మ బి. ఏ. గారు, అమాంతంగా ఎస్టేటు సర్వేను వదలిపెట్టి మదాస్మునుప్రభుత్వ డెవలెప్ మెంటు స్కీములో విలీనమై, చిత్తూరు జిల్లా నగిరిఫిర్కా డెవలెప్మెంటు ఆఫీసరుగా పోవటానికి తీవ్రాతితీవ్రంగా ప్రయత్నిస్తున్నారని పశ్చిమగోదావరిజిల్లా కోవ్వూరు పాలెం రీజనల్ డెవలెప్ మెంటు భరవసాగింగల కథనాలపట్లిపలుకుతూ వున్న దంటూరు. ఇది ఎంతవరకునిజమో తెలిసినపెద్దలు లోపాయికారిగానైనా సెలవియ్యగలరా?

* * *

తిరుత్తని హాస్పిటల్ కాంపౌండరు రాజు రోగులమీద అధ్వాన్నంగా, చేతులుచాపి వేస్తున్నాడని పుకారుగావుంది. మంచివాడైన డాక్టరు కాంపౌండరును మందలిస్తేబాగుండునని ఏదున్నా తప్పైనా మదలిపేస్తారా?

* * *

